65)శ్రీ

ప|| అల్పశక్తివాడ నేను అధికశక్తివి నీవు । పోల్ప నెంతపనికి బూనితివయ్యా ॥

చ|| నీపదధ్యానములోనే నిండెను నామనసెల్ల । యేపున నీసాకార మేమిట భావింతునయ్య ।
చూపు నీసింగారమందే చొక్కి తగులాయ నిదె । ఆపి నీ యంగకాంతు లవేమిటి జూతునయ్య ॥

చ|| నాలుక నీకడలేనినామములే నుడిగీని । మేలిమి నీగుణము లేమిట బొగడుదునయ్య ।
గాలివంటివీనులు నీకథల దనిసెనయ్య । యీలీల నీయనంతమహిమ యెందు విందునయ్య ॥

చ|| నీకు శరణని యిట్టె నే ధన్యుడనైతి । యీకడ నీసేవసేసి యేమి గట్టుకొందునయ్య ।
శ్రీకాంతుడవైన శ్రీవేంకటేశ నీకు । వూకొన నాజన్మఫల మొకమొక్కు చాలునయ్య ॥